మత్తురహిత జిల్లాగా మార్చాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు

గద్వాల, ఆగస్టు 14: మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలల వద్ద డ్రగ్స్‌ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా అధికారులు చూడాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మత్తు, గంజాయి రవాణా జరుగకుండా సమన్వయంతో పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేకంగా రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్లలో గట్టి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో ప్రజలు మత్తు పదార్థాలను వినియోగించకుండా, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు గోవింద్‌నాయక్, ఫర్వేజ్‌అహ్మద్, సాయినిధిరెడ్డి, ఎస్తేర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెబ్బేరు దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ఆత్మకూరు, ఆగస్టు 14: రోగులకు మెరుగైన సేవలందించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం మండలంలోని తిప్డంపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. భవనాన్ని పరిశీలించి తగిన వసతులు సమకూర్చేలా ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో జ్వరసర్వే చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా దోమల వ్యాప్తిని నియంత్రించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి నందకిశోర్, ఎంపీడీవో సుజాత, ఎంపీవో శ్రీరామ్‌రెడ్డి, సీహెచ్‌వో సురేశ్, ఎంపీహెచ్‌ఈవో విద్యాసాగర్, ఆరోగ్య పర్యవేక్షకుడు సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జ్వర సర్వే నిర్వహించాలి

పెబ్బేరు, ఆగస్టు 14: ప్రతిరోజూ జ్వరం సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమం లో పల్లె దవాఖాన వైద్యుడు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, సిబ్బంది రాజశేఖర్, రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన ఎస్పీ

రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినం వేడుకలకు వచ్చే ప్రజలు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు, పోలీస్ సిబ్బంది పరేడ్ రిహార్సల్స్‌ను ఎస్పీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలియజేశారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ గుణశేఖర్, ఆర్‌ఐ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

పోలీస్ వాహనాల తనిఖీ

వనపర్తి టౌన్, ఆగస్టు 14: జిల్లా పరిధిలోని పోలీస్ వాహనాల పనితీరు, వాటి నిర్వహణను ఎస్పీ రావుల గిరిధర్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌తో బుధవారం పరిశీలించారు. వాహనాల పనితీరు, నిర్వహణపై రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఎస్పీకి నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో వాహనాలు నిరంతరంగా ప్రజాసేవలకు ఎలాంటి అటంకాలు కలుగకుండా సాఫీగా సేవలు కొనసాగించాలన్నారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను నెలవారీగా అందజేయాలని మోటర్ వాహనాల అధికారికి తెలియజేయాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కండీషన్‌లో ఉంచాలని డ్రైవర్లకు ఆదేశించారు. ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు పాటించేందుకు డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యాలయంలో డ్రైవర్లతో కలిసి కార్యమ్స్ ఆడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు గిరిధర్, ముత్యాలు, ఆర్‌ఐ రాజు, ఆర్‌ఎస్‌ఐ రాజేశ్, ఏఆర్ ఎస్‌ఐ రాజు, ఆర్‌ఎస్‌ఐ రాజు